# ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- కాల్వపల్లితండాలో బతుకమ్మ చీరెల పంపిణీ

మిర్యాలగూడ రూరల్ : అక్టోబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాల్వ పల్లితండాలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం రూ.90 లక్షలతో నిర్మించనున్న మూడు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం అమలు చేస్తున్నదన్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులకు రూ.3 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు పావలా వడ్డీతో రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుబ్బారెడ్డి గూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నూతన గ్రామపంచాయ తీలో పంచాయతీ భవన నిర్మాణం చేపడుతు న్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీని వాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, రైతు బంధు సమితి మండలాధ్య క్షుడు గడగోజు ఏడుకొండల్, ఎంపీడీఓ గార్ల పాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్‌లు గజ్జల జయమ్మా కోటిరెడ్డి , నామ అలెగ్జాండర్, మంజ్యానా యక్, లింగయ్య, భిక్షానాయక్ పాల్గొన్నారు.

## దుబ్బ తండాలో పశువైద్య శిబిరం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎల్‌డీఏ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 4 : మండలంలోని దుబ్బతండాలో బుధవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని వెటర్నరీ డీఎల్‌డీఏ ఈఓ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఏడీఏ జూలకంటి వెంకటరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి పశువుకు వైద్య సేవలం దేలా చూడాలన్నారు. రైతులు పంటల సాగుతోపాటు సాగుకు అనుబంధంగా పశు పోషణ చేయడం లాభదాయకమన్నారు. శిబి రంలో 124 పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి దుర్గారమాదేవి, సర్పంచ్ మాలోతు అంజమ్మ, అనుదీప్, మురళి పాల్గొన్నారు.

# జీపీఎఫ్ కార్యాలయం ప్రారంభం

సూర్యాపేట, అక్టోబర్ 4 : ఉమ్మడి జిల్లా పరి ధిలో ఉన్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీ ఎఫ్) విభాగానికి జిల్లా కేంద్రంలో నూతనంగా కార్యాలయం ప్రారంభించడం జరిగిందని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాల యంలో నూతన జీపీఎఫ్ కార్యాలయంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లా పరిషత్ విభజనలో భాగంగా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఈ కార్యాలయం ఇప్పుడు సొంత జిల్లాకు పూర్తి స్థాయిలో తరలించినట్లు తెలిపారు. దాంతో జిల్లాలోని 2,399 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 19 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు జీపీఎఫ్ లోన్, పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని వాటి పేమెంట్ ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు.

# పేదల ఆత్మగౌరవం పెంచేందుకే డబుల్ బెడ్రూం ఇండ్లు

- రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు
- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- దేవరకొండలో 544 డబుల్ బెడ్రూం ఇండ్లు పేదలకు పంపిణీ


దేవరకొండలో డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, అక్టోబర్ 4 : పేదల ఆత్మగౌరవం పెంచేందుకే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవర కొండ మండలం కొండభీమనపల్లి సమీపంలో 544 డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాన్ని బుధవారం రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం దేవరకొండ మున్సిపా లిటీకి చెందిన 484 మందికి, కొండభీమనపల్లికి చెందిన 60 మంది లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేశారు. అనంతరం పెంచికల్ పహాడ్‌లో రూ.2.20 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాల నలో పేదల కండ్లల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. గత పాలకులు రాష్ట్రంలో పేదలకు ఒక్క ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్ల పాలనలో పార్టీలకతీతంగా ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. గత పాలకుల కనీసం తాగునీరు కూడా అందించలేదని.. దాంతో ప్రజలు ఫ్లోరిన్ నీటినే తాగి ఫ్లోరోసిస్ బారిన పడి నరకయాతన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు కాగానే మిషన్ భగీరథ పథ కాన్ని అమలు చేసి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీ టిని అందించడం ద్వారా ఫ్లోరోసిస్ మహమ్మారిని పారద్రోలిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, బిడ్డ పుట్టిన ప్పటి నుంచి పెరిగేంత వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటున్నదన్నారు. రైతులు ఆర్థిక సమస్యలను అధిగమించి దీమాగా సాగు చేసుకునేందుకు రైతు బంధు పథకం కింద ఎకరానికి రూ.10వేల చొప్పున అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. దాంతో పాటు రైతులకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కుల వృత్తుల వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం వారికి అనేక పథకాలు అందిస్తూ ఆదు కుంటుందన్నారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతో పాటు పౌష్టికాహారం అందిస్తు న్నదని, అనంతరం వారికి గురుకుల విద్యాల యాల్లో నాణ్యమైన విద్య అందించి ప్రయోజకులను చేస్తున్నది సీఎం కేసీఆరే అన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో సైతం మౌలిక వసతులు కల్పిస్తూ పేద విద్యా ర్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుందని, ప్రస్తుతం అల్పాహారం అందించే దుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాల మూరు– రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు డిండి ఎత్తి పోతల పథకం, ఐదు లిఫ్టులను పూర్తి చేసుకుంటే దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలం అవు తుందని మంత్రి చెప్పారు. రానున్న ఆరు నెలల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా ఎమ్మెల్యేగా రవీంద్రకుమా ర్‌ను మళ్లీ గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని మంత్రి కోరారు. గత పదేండ్లుగా కనిపిం చని నాయకులంతా ఎన్నికల ముందు వస్తుంటారని .. మళ్లీ మోసం చేసేందుకు కల్లబొల్లి కబుర్లు చెబు తుంటారని.. వారిని నమ్మి మోసపోవద్దని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

### బీఆర్ఎస్‌కే పట్టంకట్టాలి : ఎంపీ బడుగుల

ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లా డుతూ దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం మంత్రి జగ దీశ్‌రెడ్డితో చర్చించి ప్రభుత్వం ద్వారా అధిక నిధులు మంజూరు చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నారని తెలిపారు. దేవ రకొండను ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రవీం ద్రకుమార్‌ను మరోసారి అధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు.

### సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లా డుతూ నియోజకవర్గానికి మంజూరైన 1400 డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మంత్రి జగ దీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మన కోసం నిత్యం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. సమావేశంలో అద నపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్, ఎంపీపీ మాధవరం సునీతాజనార్దన్‌రావు, జడ్పీటీసీ మారుపాకుల అరుణాసురేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్‌అలీ, కొండభీమనపల్లి సర్పంచ్ మును కుంట్ల విద్యావతీవెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు టీవీఎన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి, తూం నాగార్జున్‌రెడ్డి, పీఆర్ ఈఈ రాంచంద్రా రెడ్డి, డీఈ లింగారెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ శ్రీరాములు, కౌన్సిలర్లు వెంకటేశ్‌గౌడ్, రైస్, అంజిగౌడ్, మల్లేశ్వరి, భాగ్యలక్ష్మి, భూదేవి, నాయ కులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నాంపల్లిలో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

నాంపల్లి : మండల కేంద్రం నుంచి ముష్టిపల్లి వరకు రూ.32.50 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభా కర్‌రెడ్డితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు, గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, అధికార ప్రతినిధి పొంగుల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు కుంభం కృష్ణారెడ్డి, పొన్నగంటి వెంకన్న, మునగాల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME
I, KARNATE RAVEENDRA REDDY S/O. KARNATE NAGI REDDY (Previous name) R/o.06-02-1289 Plat No.34, New VT Colony, Nalgonda. 508001. Hence I Changed my name as KARNATI RAVEENDRA REDDY S/o.KARNATI NAGI REDDY (Present).
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా. చర్లపల్లి, మం. నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638 |

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై దుష్ప్రచారం తగదు

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్‌గౌడ్

వేములపల్లి, అక్టోబర్ 4 : మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు దుష్ప్రచారం చేయడం తగదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డల కోసం పార్టీలకతీతంగా కల్యాణలక్ష్మి కింద రూ.లక్ష, గృహలక్ష్మి పేరిట రూ.3లక్షలతోపాటు బతు కమ్మ చీరెలను పంపిణీ చేస్తుందన్నారు. మంగళవారం శెట్టి పాలెంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు గ్రామపంచాయతీ భవన ప్రారంభో త్సవానికి వచ్చి ప్రజలనుద్దేశించి ప్రభుత్వ పథకా లను వివరిస్తున్న తరుణంలో బీజే పీకి చెందిన వనం విజయ అనే మహిళ పదే పదే విసిగించిందన్నారు. ఎమ్మెల్యేను బదనాం చేయాలనే ఉద్దేశంతో బీజేపీ నాయ కులు కావాలనే ఆమెను సభ దగ్గరకు తీసుకొ చ్చారన్నారు. ప్రసంగానికి అడ్డు వస్తుండ డంతో ఆమెను అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారన్నారు. ఈ విషయంపై బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు కావాలనే ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేయడాన్ని ఖండిం చారు. సమావేశంలో సర్పంచ్ మజ్జిగపు పద్మాసుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నక్క సైదులు, కట్టా వెంకటయ్య, ఇరుగు వెంక టయ్య, గోపాల్‌రావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా రాములు


రాములు

దేవరకొండ, అక్టోబర్ 4 : న్యాయ వివాదాలతో వచ్చే కక్షిదారులకు ఉచితంగా సేవలు అందించడా నికి లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా మాడెం రాములును నియమిస్తూ జిల్లా లీగల్ అథారిటీ చైర్మన్ బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మూడు సంవత్సరాలు సేవలు అందించనున్నారు.

## నిడమనూరు ఏజీపీగా శ్రీనివాస్


ఏజీపీగా నియామక ఉత్తర్వులు అందుకుంటున్న శ్రీనివాస్

నిడమనూరు, అక్టో బర్ 4 : నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా పెద్దబోయిన శ్రీని వాస్ యాదవ్ బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.